RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - సంపుటి :1 - సంచిక 345 - పేజీలు : 6- వెల : రూ : 3- బుధవారం 8 , మే 2024

## హై లైట్స్

### క్లాట్-2025 ప్రవేశ పరీక్ష తేదీ విడుదల..




వాస్తవ తెలంగాణ న్యూఢిల్లీ, మే 7: దేశవ్యాప్తంగా ఉన్న నేషనల్ లా స్కూల్స్, యూనివర్సిటీల్లో 'లా' యూజీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్) 2025 పరీక్ష తేదీ వెల్లడైంది. ఈ మేరకు కన్సార్టియం ఆఫ్ నేషనల్ లా యూనివర్సిటీస్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. పరీక్ష తేదీకి సంబంధించిన ప్రకటనను తన అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. తాజా ప్రకటన మేరకు క్లాట్ 2025 పరీక్ష ఈ ఏడాది డిసెంబర్ 1 (ఆదివారం)వ తేదీన నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఈ తేదీన మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు అన్ని ఇండియన్ లా కోర్సులకు కలిపి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. ఈ మేరకు పరీక్ష నిర్వహణ తేదీని ఎగ్జిక్యూటివ్ కమిటీ, కన్సార్టియం ఆఫ్ నేషనల్ లా యూనివర్సిటీస్ నిర్ణయించింది. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ జులై 2024 మొదటి వారంలో ప్రారంభం అవుతుంది. ఇతర పూర్తి వివరాలు అధికారిక నోటిఫికేషన్ విడుదలైన తర్వాత తెలుసుకోవచ్చు. కాగా న్యాయ విద్యలో ప్రవేశాలకు ప్రతీయేట కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్) ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఆలిండియా స్థాయిలో నిర్వహించే కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్) పరీక్షలో వచ్చిన ర్యాంకు ఆధారంగా నేషనల్ లా స్కూల్స్, యూనివర్సిటీలలో అడ్మిషన్లు కల్పిస్తారు. ఇందులో మెరుగైన ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎంలలో ప్రవేశాలు పొందవచ్చు. యూజీ కోర్సులకు 10ం2, పీజీ కోర్సులకు ఎల్ఎల్‌బీ డిగ్రీలో ఉత్తీర్ణులైన ఉండాలి.

### ఓటు వేసిన ప్రధాని నరేంద్ర మోడీ..



డిల్లీ - తవాస్తవ తెలంగాణ ం :దేశంలో మూడో విడత సార్వత్రిక ఎన్నికలు కొనసాగుతున్నాయి. గుజరాత్, కర్నాటకలో 14, మహారాష్ట్రలో 11, ఉత్తర ప్రదేశ్‌లో 10, మధ్యప్రదేశ్ 9, ఛత్తీస్‌గఢ్‌లో 7 ఏడు స్థానాలు సహా పశ్చిమ బెంగాల్, బీహార్, అసోం, గోవాలో పోలింగ్‌కు ఏర్పాట్లు చేసింది ఎన్నికల సంఘం. మొత్తం 11 రాష్ట్రాలు.. 93 సీట్లకు పోలింగ్ కొనసాగుతోంది. ఈ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా అహ్మదాబాద్‌లోని పోలింగ్ బూత్‌లో ప్రధాని నరేంద్ర మోడీ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజలకు అభివాదం చేసిన తర్వాత ఒక వృద్ధ మహిళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి రాఖీ కట్టింది. ప్రధాని చేతులు జోడించి ఆమె ఆశీస్సులు కోరారు. ప్రధాని మోదీ ఓటు వేసిన తర్వాత రోడ్డుకు ఇరువైపులా ఉన్న జనాల వైపు చూస్తూ అభివాదం చేశారు. ఈ ఉదయం ఓటు వేయడానికి ప్రధాని మోదీ సోమవారం అర్ధరాత్రి గుజరాత్ చేరుకున్నారు. ఆయనతో పాటు అమిత్ షా కూడా పోలింగ్ బూత్ వద్ద ఉన్నారు.అతను తన సంప్రదాయ కుర్తా పైజామా, కుంకుమపువ్వు రంగు హాఫ్ జాకెట్ ధరించారు. పోలింగ్ బూత్ నుంచి బయటకు వెళ్లిన ఆయన తన వేలిపై చెరగని సిరా గుర్తును చూపించి మీడియాతో మాట్లాడుతూ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓటు వేయాలని కోరారు.

**అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి**



### ప్రభుత్వానికి గూఢచారులుండటం

# సహజం..

## కె సి ఆర్



హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ ం : పార్లమెంట్ ఎన్నికల వేళ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. గత ప్రభుత్వ హయాంలో అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సహా.. పలు పార్టీల నేతలు, వ్యాపారవేత్తల ఫోన్లు ట్యాపింగ్ అయినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఫోన్ ట్యాపింగ్ ద్వారానే ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయాలు సాధించిందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నారు. అప్పటి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నిబంధనలకు విరుద్ధంగా ఫోన్లు ట్యాపింగ్ చేయించారని మండిపడుతున్నారు. ఈ కేసులో ఇప్పటికే పలువురు పోలీసు ఉన్నతాధికారులు అరెస్టు కాగా.. విచారణ కొనసాగుతోంది. ఇదే క్రమంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, బీజేపీలు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని కీలక ప్రచార అస్త్రాలుగా మలుచుకున్నారుఈ నేపథ్యంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై మాజీ సీఎం కేసీఆర్ స్పందించారు. ఓ ప్రముఖ మీడియా దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక కామెంట్స్ చేశారు. ప్రభుత్వానికి గూఢచారులుండడం, వారు నివేదికలివ్వడం అత్యంత సహజ పరిణామమని అన్నారు. సీఎం, ఇతర మంత్రుల చేతికి ఆ రిపోర్ట్‌లు వస్తాయని.. కానీ, వాళ్లు ట్యాపింగ్ చేశారా? లేదా? అనేది మాకేలా తెలుస్తుందని అన్నారు. అది తమ పరిధిలోకే రాదని.. ఫోన్ ట్యాపింగ్‌తో మాకేం సంబంధం? అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత తెలివితక్కువగా ఆలోచిస్తుందని తాను అనుకోలేదని చెప్పారు.తమ పదేళ్ల మా పాలనలో అద్భుతాలు సృష్టించామని.. ఐదు నెలల పాలనలోనే ప్రజల్ని కాంగ్రెస్ రాచిరంపాన పెట్టిందని మండిపడ్డారు. ఆ ప్రభావం పార్లమెంట్ ఎన్నికల్లో కచ్చితంగా కనిపిస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికలను రెఫరెండమన్న సీఎం రేవంత్ తోక ముడిచారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యాయని ఆ రెండు పార్టీలు ఒకటేనని చెప్పారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత తెలంగాణలో అనిశ్చితి వస్తుందని.. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వమే కొలువుదీరనుందని అన్నారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మెజార్టీ సీట్లు సాధిస్తుందని.. సంకీర్ణ ప్రభుత్వంలో తాము కీ రోల్ పోషిస్తామన్నారు.ప్రధాని మోదీ వికృతరూపానికి ఢిల్లీ మద్యం కేసు నిదర్శనమని కేసీఆర్ ఫైరయ్యారు. ఆడబిడ్డ అని చూడకుండా అప్రజాస్వామికంగా, అరాచకంగా, క్రూరంగా తన కుమార్తె కవితను జైల్లో పెట్టించారనన్నారు. మోదీ వికృత పాలనకు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు చరమగీతం పాడతారని జోష్యం చెప్పారు.

### ప్రజ్వల్ రేవణ్ణను దేశం దాటించి..

# మాలాంటి వారిని

## అరెస్టు చేయడం అన్యాయం

### - ఎమ్మెల్సీ కవిత



న్యూఢిల్లీ - వాస్తవ తెలంగాణ : ప్రజ్వల్ రేవణ్ణ వంటి వారిని దేశం దాటించారు.. మాలాంటి వారిని అరెస్టు చేయడం చాలా అన్యాయం అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. ఈ విషయం అందరూ గమనించాలని కోరుతున్నానని కవిత సూచించారు. మంగళవారంతో కవితకు జ్యుడిషీయల్ కస్టడీ ముగియడంతో ఆమెను ఇవాళ కోర్టులో హాజరు పరిచారు. కవితకు ఈ నెల 14వ తేదీ దాకా జ్యుడిషియల్ కస్టడీ పొడిగించింది కోర్టు. ఈ సందర్భంగా కవిత కోర్టు హాలు నుంచి బయటకు వస్తూ పై వ్యాఖ్యలు చేశారు. జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ సెక్స్ స్కాండల్ వ్యవహారం కర్ణాటకలో రాజకీయ దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల ప్రచారం మొత్తం సెక్స్ స్కాండల్ చుట్టూనే తిరిగింది. ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) బెంగళూరులోని బసవనగుడిలో గల మాజీ ఎమ్మెల్యే, ప్రజ్వల్ తండ్రి రేవణ్ణ ఇంట్లో సోమవారం తనిఖీలు నిర్వహించి కొన్ని వస్తువులను స్వాధీనం చేసుకొంది. మరోవైపు ప్రజ్వల్ స్వదేశానికి త్వరలో తిరిగి రావొచ్చనే అంచనాల నేపథ్యంలో బెంగళూరు విమానాశ్రయం వద్ద భద్రత సిబ్బంది అప్రమత్తం అయ్యారు.

### ఢిల్లీ వాళ్లతో కలిసి చంద్రబాబు

# పథకాలు ఆపుతున్నారు

## జగన్



ఢిల్లీ -వాస్తవ తెలంగాణ : ఢిల్లీ వాళ్లతో కలిసి చంద్రబాబు కుట్రలు చేస్తూ పథకాలు ఆపుతున్నారని మండిపడ్డారు సీఎం జగన్. అక్కచెల్లెమ్మలకు డబ్బులు రాకుండా అడ్డుకుంటున్నారని.. వీళ్లు పథకాలను అడ్డుకున్నా.. వైసీపీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరన్నారు జగన్. జూన్ 4 తర్వాత ఆగిన పథకాల నగదును అక్కచెల్లెమ్మల ఖాతాలో జమ చేస్తామన్నారాయన. 2019లో ప్రజలంతా కలిసి సైకిల్‌ని విరిచేశారన్నారు సీఎం జగన్. ఆ తప్పు పట్టిన సైకిల్‌ను బాగుచేసేందుకు చంద్రబాబు ముందు ఎర్రచొక్కాల పంచన చేరాడని.. వారితో పనికాదని తెలిసి దత్తపుత్రుడిని ఆశ్రయించాడని అన్నారు. ఆ తర్వాత వదినమ్మతో కలిసి ఢిల్లీ పెద్దలను ఆశ్రయించాడన్నారు. ఇప్పుడు సైకిల్ బెల్ మాత్రమే మిగిలిందని.. ఆ బెల్లే వారి అబద్ధాల మేనిఫెస్టో అని విమర్శలు చేశారు జగన్. దేవుడి దయ.. ప్రజలు దీవెనలు ఉన్నంత వరకు తన విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరన్నారు సీఎం జగన్.ఊరంతా ఒకదారైతే.. ఉలిపికట్టెది మరో దారి అన్నట్టుగా తయారైంది ఏపీ పరిస్థితి. తెలంగాణలో పథకాలు యథాతథంగా కంటిన్యూ అవుతుండగా.. ఏపీలో మాత్రం రాజకీయం రాజుకుంటోంది. సాఫీగా సాగుతున్న పథకాలకు సడెన్ బ్రేక్ పడుతోంది. ఏపీలో పెన్షన్ ఇంకా టెన్షన్ పెడుతూనే ఉంది. ఈ రాద్ధాంతం ముగియక ముందే పేదలపై మరో పిడుగు పడింది. పథకాల చివరి దశ చెల్లింపులకు రెడ్ సిగ్నల్ వేసింది ఈసీ. ఈ పరిణామంతో కోడ్ ముగిసేదాకా ముందడుగు వేయలేని పరిస్థితి నెలకొంది. తెలంగాణలో మాత్రం భిన్నమైన పరిస్థితి ఉంది. రైతు భరోసా సాయాన్ని రిలీజ్ చేస్తోంది అక్కడి ప్రభుత్వం. తెలంగాణ పథకాలకు అనుమతి ఇస్తోన్న ఈసీకి ఏపీ విషయంలో వచ్చిన ఇబ్బందేంటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.ఇదే విషయమై నిప్పులు చెరిగారు సీఎం జగన్. పథకాలపై ప్రతిపక్షం పగబట్టిందని ఆరోపించారు. పథకాలను బాబు ఆపుతున్నాడంటూ ఫైర్ అయ్యారు. నిమ్మగడ్డ రమేష్ ద్వారా పథకాల్ని ఆపాడని విమర్శించారు సీఎం. పేదల్ని వేధించడం చంద్రబాబుకు సరదా అని విమర్శించారు సజ్జల. రాష్ట్రానికి చీడలా తయారయ్యారంటూ ఫైరయ్యారు. ఏపీలో ఈసీ బ్రేకులేసిన పథకాలు ఎప్పటి నుంచో అమలవుతున్నాయ్. ఆన్‌గోయింగ్ పథకాలపై ఆంక్షలు రాజకీయ రచ్చ రాజేస్తున్నాయి. మే నెలలో విడుదల చేయాల్సిన సంక్షేమ పథకాల్లో ఫీజు రీఎంబర్స్‌మెంట్ (విద్యాదీవెన), ఇన్ పుట్ సబ్సిడీ (రైతు భరోసా) లాంటి పథకాలు ఉన్నాయి. కాగా గత నెల నుంచే ఆసరా పింఛన్లను వాలంటీర్లు నేరుగా ఇంటికి వెళ్లి అందించే ప్రక్రియను ఈసీ ఆపేసిన విషయం తెలిసిందే.

### కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులోనూ

# దక్కని ఊరట..



ఢిల్లీ - వాస్తవ తెలంగాణ : ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు సుప్రీంకోర్టు లోనూ ఊరట లభించలేదు. ఆయన పెట్టుకున్న బెయిల్ పిటిషన్‌పై వాదనలు విన్న దేశ సర్వోన్నత న్యాయస్థానం తన నిర్ణయాన్ని రిజర్వ్‌లో ఉంచింది తదుపరి విచారణ గురువారం లేదా వచ్చే వారంలో జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.కాగా, ఈ కేసులో తనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. కేజ్రీ పెట్టుకున్న బెయిల్ పిటిషన్‌పై ఇవాళ సుప్రీంకోర్టు విచారణ జరిపింది. లోక్‌సభ ఎన్నికల వేళ ఓ పార్టీ అధినేతగా ఆయన ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని విచారణ సందర్భంగా న్యాయస్థానం అభిప్రాయపడింది. లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, ఒకవేళ మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేస్తే.. అప్పుడు ఎక్సైజ్ పాలసీ కేసుతో లింకున్న ఫైల్స్‌ను కేజ్రీ చూడరాదు అని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ముఖ్యమంత్రిగా అధికారిక బాధ్యతలు నిర్వర్తించొద్దని సూచించిందఅయితే, సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని ఈడీ వ్యతిరేకించింది. సీఎం అయినంత మాత్రాన ఈ కేసును ప్రత్యేకంగా పరిగణించకూడదని అభిప్రాయపడింది. కేసుల విషయంలో రాజకీయ నాయకులకు మినహాయింపు ఉండకూడదని స్పష్టం చేసింది. ఇరు పక్షాల వాదనలూ విన్న అత్యున్నత న్యాయస్థానం ప్రస్తుతానికి ఎలాంటి ఆదేశాలూ ఇవ్వలేదు. తన నిర్ణయాన్ని రిజర్వ్‌లో ఉంచింది. మరోవైపు ఈ కేసులో కేజ్రీవాల్ జ్యుడీషిల్ కస్టడీని ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు మరోసారి పొడిగించింది. మే 20వ తేదీకి కేజ్రీ కస్టడీని పొడిగిస్తూ తీర్పు చెప్పింది.

# కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేసి గెలిపించండి

## -ఆర్యవైశ్యులను కోరిన పరమేశ్వర్‌రెడ్డి





**కాప్రా, మే 7 (** వాస్తవ తెలంగాణ : మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతమహేందర్‌రెడ్డికి ఓటేసి గెలిపించాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుతోనే అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం జరుగుతుందన్నారు. కాప్రా సర్కిల్ ఏఎస్‌రావునగర్‌లోని వాసవి భవన్‌లో సోమవారం ఆర్యవైశ్య సంఘం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి పరమేశ్వర్‌రెడ్డి విచ్చేసి మాట్లాడారు. మహాత్మగాంధీ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు తన ప్రాణాన్నే పణంగా పెట్టారని గుర్తు చేశారు. ఆర్యవైశ్యులు మొదటి నుంచి కూడా కాంగ్రెస్‌తోనే ఉంటూ వస్తున్నారని గుర్తు చేశారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా న్యాయం వైపు నిలపడే కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తూ వస్తున్నట్టుగా తెలిపారు. ఇప్పుడు జరగబోయే పార్లమెంటు ఎన్నికలలోనూ కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డికి ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మెన్ కాలువ సుజాత ,పెద్ది నాగరాజ్ ,పెద్ది సీను ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు.

# రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకై నాచారం

## కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ ప్రచారం



**నాచారం, మే 7 (**వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల ప్రకారం మల్కాజ్గిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకై నాచారం డివిజన్ కార్పొరేటర్శాంతి సాయిజెన్ శేఖర్ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా గడప గడపకు ప్రచారం చేయడం జరుగుతుంది . ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వ హయాంలో హైదరాబాదులో జరిగిన అభివృద్ధి మునుపెన్నడూ ఏ ప్రభుత్వంలోను జరగలేదని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకున్నారని. హైదరాబాదులో అందరూ ఎమ్మెల్యేలు బి ఆర్ ఎస్ ఎలా గెలిచారో అలాగే ఎంపీ అభ్యర్థులు కూడా బి ఆర్ ఎస్ పార్టీ వారే గెలుస్తారని ప్రజలు అంటున్నారని పేర్కొన్నా

# పట్నం సునీత మహేందర్ రెడ్డికి ఓటు వేస్తే..

## నాకు వేసినట్టే-ఉప్పల్ కార్నర్ మీటింగ్ లో సీఎం రేవంత్ రెడ్డి







## - రోడ్ షో, మీటింగ్ కు భారీగా ఏర్పాట్లు చేసిన పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, మే 7 (** వాస్తవ తెలంగాణ ):మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డికి ఓటు వేస్తే.. నాకు వేసినట్టేనని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.అభివృద్ధి చేసే పార్టీగా కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని సూచించారు. సునీత మహేందర్ రెడ్డిని గెలిపిస్తే మిగతా అభివృద్ధి, సంక్షేమం ఈ నియోజకవర్గంలో పని చేసిన ఎంపీగా తాను చూసుకుంటానన్నారు. పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం సోమవారం ఉప్పల్లో రోడ్ షో, కార్నర్ మీటింగ్ జరిగింది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు చేశారు. పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు.కార్యక్రమంలో ఎంపి అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ,మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మైనంపల్లి హనుమంత్ రావు,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్లు మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి, బొంతు శ్రీదేవి గారు ,స్వర్ణ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# వనిత భౌతికకాయానికి ఎంపీఆర్ నివాళి





**కాప్రా, మే 7 (** వాస్తవ తెలంగాణ ):కాప్రా మాజీ కౌన్సిలర్ రాజేందర్ తమ్ముడి కూతురు వంపుగూడ కు చెందిన వనిత అనారోగ్యంతో మృతి చెందారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ,కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ,సీతారాం రెడ్డి మంగళవారం వనిత భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు.వనిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# చిల్కానగర్ డివిజన్లో బిఆర్ఎస్ ప్రచారానికి అపూర్వ స్పందన : కార్పొరేటర్ బన్నాల





**చిల్కానగర్ –**వాస్తవ తెలంగాణ : చిల్కానగర్ డివిజన్లో బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ కార్పొరేటర్ మరియు స్టాండింగ్ కమిటీ మెంబర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం జోరు అందుకున్నదిడివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో పార్టీ నాయకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గారికి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ మహిళలకు బొట్టు పెడుతూ ఓటు అభ్యర్థించడం జరిగిందిప్రజా శ్రేయస్సు కోసమే అహర్నిశలు తపనపడే కేసీఆర్ గారిని గెలిపించాలంటే, ఈవీఎంలోని నాలుగో (4) సీరియల్ నెంబర్ పై కారు గుర్తుపై ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డి గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, సోషల్ మీడియా అధ్యక్షులు బింగి శ్రీనివాస్, బాలు యాదవ్, శ్యామ్, బాలు ముదిరాజ్, మార్క శీను, గణేష్ మొదలగు వారు పాల్గొన్నారు

# రామంతపూర్ డివిజన్ లో

# ప్రచార జోరు పెంచిన బిజెపి





**- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, కార్పోరేటర్ బండారు శ్రీవాణి**

**రామంతపూర్, మే 7 (** వాస్తవ తెలంగాణ ):పార్లమెంటు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం రామంతపూర్ లో బిజెపి నాయకులు శాగారవీందర్, వేముల వెంకట్ రెడ్డి, ఆది సత్యనారాయణ, రేవు నరసింహ కురుమ, రాపోల్ మహేందర్ ల ఆధ్వర్యంలో భరత్ నగర్, శ్రీనగర్ కాలనీ లకు సంబంధించిన బూత్ లు 257,258,260,261 బూతుల పరిధిలో అధ్యక్షులు, కోఆర్డినేటర్లు తో కలిసి ప్రచారం నిర్వహించారు. దేశంలో నరేంద్ర మోడీ , మల్కాజ్గిరిలో ఈటెల రాజేందర్ గారు కు మద్దతుగా భారీగా ప్రచారం చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ , రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ముత్తినేని జగదీష్, వాళ్లకు జగన్ యాదవ్, సంకురి కుమారస్వామి, కందకట్ల దయానంద రెడ్డి, పో రెడ్డి మహేశ్వర్ రెడ్డి, ఇల్లిటం నరసింహారెడ్డి, శైలేందర్, రాంబ్రహ్మం, సిహెచ్ రాములు, పరుశు రాం, మహిళా మోర్చా అధ్యక్షురాలు తాల్ల మంగ గౌడ్, స్వర్ణ షిండే,అరుణ, శారద, ప్రేమలత, సుధా మరియు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఉన్మాది బిజెపి పార్టీ వ్యతిరేకంగా విద్యార్థి యువకులు పోరాడాలి

## .ఉన్మాదపు బీజేపీ వ్యతిరేకంగా విద్యార్థి యువతరం పోరాడాలని పి వై ఎల్ -పి డి ఎస్ యు



**కూసుమంచి –** వాస్తవ తెలంగాణ : రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదం పై ఎక్కు పెట్టిన నూనుగు మీసాల మన్యం వీరుడు స్ఫూర్తి తో ఈ దేశంలో మత ఉన్మాదన్ని రెచ్చగొట్టే బీజేపీ కి వ్యతిరేకంగా విద్యార్థి యువతరం పోరాడాలి. పీ వై ఎల్ భరత్,పీ డి ఎస్ యులక్ష్మణ్...విల్లంబులు చేత పట్టి బ్రిటిష్ సాయుధ బలగలను ముంచెమటలు పట్టించి నెలరాలిన మన్యం వీరుడు అల్లూరి స్ఫూర్తి తో దేశంలో మతం పేరుతో, కులం పేరుతో విభజించి పాలిస్తూ మత కల్లోలలను సృష్టిస్తున్న ఉన్మాదపు బీజేపీ వ్యతిరేకంగా విద్యార్థి యువతరం పోరాడాలని పీ వై ఎల్ - రాష్ట్ర నాయకులు జక్కుల భరత్, పీ డి ఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్ష్మణులు పిలుపునిచ్చారు...మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 100 ఏళ్ల అమరాత్వం వర్ధంతి సందర్భంగా స్థానికం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రం సి పీ ఈ ఏం ఎల్ మాస్ లైన్ జిల్లా కార్యాలయం లో అల్లూరి చిత్రపటానికి పూలు తో నివాళ్లు అర్పించడం జరిగిందిఈ సందర్భంగా వారు ఆ రోజుల్లో ఏజన్సీ ప్రాంతంలోని ప్రజలు తెల్లదొరల చేతిలో అనేక దురాగతాలకు, దోపిడీలకు, అన్యాయాలకు గురయ్యేవారు. శ్రమదోపిడి, ఆస్తుల దోపిడి, స్త్రీల మానహరణం నర్వసాధారణంగా జరుగుతూ ఉండేవి. మన్యంలో గిరిజనుల జీవితం దుర్భరంగా ఉండేది. పోడుహావ్యవసాయంహాచేసుకుంటూ, అటవీ ఉత్పత్తులను సేకరించి వాటిని అమ్ముకుని జీవించే వారిపై బ్రిటీషువారు ఘోరమైన దురాగతాలు చేసేవారు ఈ దురాగతాలను సహించలేని సీతారామరాజు తిరుగుబాట్లు చేసారు. బ్రిటిషు పాలకులను ఎదిరించి సాయుధ పోరాటం చేశారు 1924హామే 7నహాకొయ్యూరు గ్రామ సమీపంలోహాఅల్లూరి సీతారామ రాజునుహాఒక చెట్టుకు కట్టివేసి ఏ విచారణ లేకుండా గుడాల్ కాల్చి చంపాడని వారన్నారు మన్యం వీరుడు అల్లూరి స్ఫూర్తి తో దేశంలో మతం పేరుతో, కులం పేరుతో విభజించి పాలిస్తూ మత కల్లోలలను సృష్టిస్తున్న ఉన్మాదపు బీజేపీ వ్యతిరేకంగా విద్యార్థి యువతరం పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ డివిజన్ అధ్యక్షులు మందా సురేష్ నగర అధ్యక్షులు ధరణి కృష్ణ పి వై ఎల్ పి డి ఎస్ యు నాయకులు చందు సునీల్ శ్రీకాంత్ స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు

భువనగిరి ఎంపి బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ విజయం కోసం

# బిజెపి భువనగిరి మండల శాఖ అధ్యక్షులు చీరిక సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం





**భువనగిరి** –వాస్తవ తెలంగాణ : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ విజయం కోసం భువనగిరి మండల శాఖ అధ్యక్షులు చిరిక సురేష్ రెడ్డి మంగళవారం భువనగిరి పరిసర ప్రాంతం పరిధిలోని మన్నేవారి పంపు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. బిజెపి మండల శాఖ అధ్యక్షులు చీరిక సురేష్ రెడ్డి ఉపాధి హామీ కూలీలను కలిసి బిజెపి అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను కోరారు. కూలీలు వారికి అనుకూలంగా స్పందిస్తూ తప్పకుండా బిజెపి ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపిస్తామని తెలిపినట్లు చీరిక సురేష్ రెడ్డి బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలోప్రధాన కార్యదర్శి వినోద్ పటేల్, మాటూరు అనిల్ గౌడ్, తోటకూర వెంకటేశ్ , కిసాన్ మోర్చ మండల శాఖ అధ్యక్షులు పడమటి మాణిక్యం రెడ్డి, సీనియర్ బిజెపి నాయకులు మన్నే మల్లారెడ్డి,. బూత్ అధ్యక్షులు, బిజెపి నాయకులు అంకెర్ల తిర్మల్, బాల్ రాజ్ , బోయిన్ మల్లేష్, మెదబోయిన సత్తయ్య తదితరుల పాల్గోన్నారు.

# కూసుమంచి మండల కేంద్రంలో ఎంపీటీసీ మాదాసుపేందర్ ఎన్నికల ప్రచారం



వాస్తవ తెలంగాణ – కూసుమంచి : ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి గారి విజయాన్ని కాంక్షిస్తూ... తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ సమాచారం శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి ఆదేశాల మేరకు కూసుమంచి ఎంపీటీసీ సభ్యులు మాదాసు ఉపేందర్ గారి ఆధ్వర్యంలో ఈరోజు కూసుమంచి మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గంగాదేవి చెరువు వద్ద ఉపాధి హామీ కూలీలతో గతంలో మహాత్మా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం అని గత %దీ=ా% ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ కూలి 272 రూ ఉన్న కూలి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 300 రూపాయలు గా పెంచడంతో పాటు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను ప్రజలకు వివరించడం జరిగింది.

# బిజెపి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



రామన్నపేట –వాస్తవ తెలంగాణ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి సీనియర్ నాయకులు సుర్వీ హరిబాబు ఆధ్వర్యంలో రామన్నపేట కేంద్రంలోని శివాలయం వీధి,వంజరివాడ ఇంటికి తిరుగుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తెలుపుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి, మోడీ కి మద్దతు తెలుపాలని బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సింగిల్ విండో డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరాచారి కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, సింగం లింగయ్య కట్కూరి బిక్షపతి కొమ్ము యాదయ్య కూనూరు సుధాకర్ నకిరేకంటి సుదర్శన్ చిన్నపాక స్వామి నకిరేకంటి సుదర్శన్ గొరిగే బీరప్ప గురుకు సైదులు దొడ్డి భాస్కర్ కట్కూరి అరవింద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెర్కిట్ లో ఇంటింటికి బిజెపి ఎన్నికల ప్రచారం

## -21 వ వార్డు మరియు 4వ.వార్డులలో ధర్మపురి అరవింద్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం



ఆర్మూర్ మే 07వాస్తవ తెలంగాణ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగాఆర్మూర్ పట్టణం పెర్కిట్ లోని 21వ. వార్డు, 4వ. వార్డు లలో బిజెపి పార్టీ తరపున దుగ్గి విజయ్ ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాల అందజేస్తూ బిజెపి ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో బిజెపి ఆర్మూర్ పట్టణ ఉపాధ్యక్షుడు దుగ్గి విజయ్ , పసుపుల సాయి, పార్టీ కార్యకర్తలు కలిసి ఇంటింటికి తిరుగుతూ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టి న సంక్షేమ పథకాలను గురించి తెలుపుతూ కమలం పువ్వు గుర్తుకే ఓటేసి ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను గెలిపించాలని, మోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, పేదలకు రేషన్ ద్వారా ఉచిత బియ్యం పంపిణీ, కరోనా సమయంలో ఉచిత వ్యాక్సిన్, బేటి బచావో, ఫోర్ వే లైన్ రోడ్ల వెడల్పులను, కేంద్ర ప్రభుత్వం మరెన్నో పథకాలను తెలంగాణకు అంకితం చేసిందని ఓటర్లకు తెలియజేశారు.

# సినీ హీరో వెంకటేష్ కు స్వాగతం పలికిన గిడ్డంగా చైర్మన్ నాగేశ్వరరావు

కూసుమంచి – వాస్తవ తెలంగాణ :సినీ హీరో వెంకటేష్ కు స్వాగతం పలికిన గిడ్డంగా చైర్మన్ నాగేశ్వరరావు సినీ హీరో విక్టరీ వెంకటేష్ కి స్వాగతం పలికిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ది.07.04.2024 ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రాఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం జిల్లాలో ప్రచార కార్యక్రమానికి విచ్చేసిన సినీ హీరో విక్టరీ వెంకటేష్ గారికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు స్వాగతం పలికారు..



# కాంగ్రెస్ ఎంపీ రఘురాంరెడ్డి విజయాన్ని కాంగ్రెస్తో గట్టింగారంలో ముమ్మరంగా ప్రచారం



కూసుమంచి – వాస్తవ తెలంగాణ : కుసుమంచి మండలంలోని గట్టుసింగారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి ఆశీస్సులతో ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ రామ సహాయం రఘురాం రెడ్డి గారి విజయాన్ని కాంక్షిస్తూ గట్టుసింగారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురాం రెడ్డి గారిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు

# బి సి. ఎస్ సి. ఎస్ టి. కులాలను మోసం చేసిన బిఆర్ ఎస్పార్టీని వాడుదాం - రఘురాం రెడ్డి ని గెలిపిద్దాం



ఖమ్మం వాస్తవ తెలంగాణ : బిసి,ఎస్సీ, ఎస్టీ లను నమ్మించి మోసం చేసిన బి ఆర్ ఎస్ ను ఓడించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురా%శీ% రెడ్డి ని గెలిపించాలి జిల్లా కాంగ్రెస్ నాయకులు, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ తెలంగాణ వచ్చాక కులవృత్తులను ప్రోత్సహిస్తానని మాయ మాటలు చెప్పి నమ్మించి మోసం చేసి గద్దె నెక్కిన. బి ఆర్ ఎస్ పార్టీ, ఏ కులవృత్తు లను ప్రోత్సహించకపోగా కులాల మధ్య చిచ్చుపెట్టి నమ్మించి మోసం చేసిన టిఆర్ఎస్ను ఓడించి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురా%శీ%రెడ్డిని అధిక మెజారిటీ తో గెలిపించాలని డీసీసీబీ డైరెక్టర్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ పిలుపు నిచ్చారు ఖమ్మం నగరం 4,5డివిజన్లలో నివాసం ఉంటున్న కామేపల్లి మండలానికి చెందిన గుగ్గిళ్ల జనార్ధన చారి తో పాటు పలు కుటుంబాలు బి ఆర్ ఎస్ పార్టీ ను వీడి మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఏలూరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగినఈ కార్యక్రమం లో పాల్గొన్న మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ సాధన లో బిసి, ఎస్సీ ఎస్టీల పాత్ర ఎంతో ఉందని, ప్రతిబిసి కులాన్ని అభివృద్ధి చేస్తానని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పిస్తానని, దళితులకు మూడెకరాల భూమిని,రైతులకురుణమాఫీఇస్తానని,నమ్మ పలికి రకరకాల మాయమాటలు చెప్పిన కేసీఆర్ ఏ ఒక్క హామీ నెరవేర్చకపోగా ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని మల్లిబాబు యాదవ్ విమర్శించారు. బీసీ కులాలు గతంలో ఇందిరమ్మ పాలనలో ఎంతో అభివృద్ధి జరిగాయని , బి ఆర్ఎస్ పార్టీ పదేండ్ల పాలనలో కుటుంబ పాలన సాగించి, దోచుకోవడం జరిగిందని, తమ సమస్యలు చెప్పుకుందామని ఎమ్మెల్యే స్థాయి నుండి మంత్రి,స్పీకర్ కెసిఆర్ ని కలవడానికి విఫల యత్నం చేశారని చివరకు తెలంగాణ ప్రజాయుద్ధనౌక గద్దర్ ను కూడా కలవకుండా అవమానించిన కెసిఆర్ మళ్లీ సానుభూతితో ప్రజల్లోకి రావడం సిగ్గుచేటని, మళ్లీ మనమంతా అభివృద్ధి చెందాలంటే, నియంత పాలన పోవాలంటే ప్రజాపక్ష పరిపాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాల్సిన అవసరం ఉందని ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి గారిని అధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లె బోయిన భారతి చంద్రం, తిరుమల రావు, పంతంగి వెంకటేశ్వర్లు, ఎల్లంపల్లి హనుమంతరావు, తమ్మినేని వెంకటేశ్వర్లు నరేందర్ సింగ్, గుంజ వెంకటేశ్వర్లు గుగ్గిళ్ళ జనార్దన్ చారి, రామాచారి చల్ల రామకృష్ణ, చల్లా శివ తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిరి లక్ష్మారెడ్డి గెలిపించాలని కోరుతూ

# చౌదరిగూడ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఇంటింటి ప్రచారం





**ఘట్కేసర్** –వాస్తవ తెలంగాణ **న్యూస్** : మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల పరిధిలోని చౌదరిగూడ గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విజయం కోసం ఆ పార్టీ చౌదరి గూడ గ్రామ శాఖ నాయకులు గ్రామంలోని పలు కాలనీలలో తిరుగుతూ రాగిణి లక్ష్మారెడ్డిగారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ విస్తృతంగా మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చౌదరి గూడ గ్రామ శాఖ టిఆర్ఎస్ పార్టీ నాయకులు వైష్ణవి కాలనీ స్వర్ణ గిరి కాలనీ విజయపురి కాలనీ యాదాద్రి కాలనీ లలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించాలని ఓటర్లను కు విజ్ఞప్తి చేశారు. **చౌదరి గూడ గ్రామ పంచాయితీ మాజీ వార్డు సభ్యులు మంద స్వామి దాస్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు (వైయస్ ఆర్) రాజశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ పసులాది నరసింహముదిరాజ్ , పార్టీ సీనియర్ నాయకులు దేశముని నరసింహ, చాట్ల నరేష్, పసులది మల్లేష్ ముదిరాజ్ , నురేష్ముదిరాజ్ , సోమయ్య ముదిరాజ్, చందు, పసులాది ఈశ్వరయ్య ముదిరాజ్, పసులది నగేష్ ముదిరాజ్, రొయ్యల యాదగిరి ముదిరాజ్, దేశగోని అఖిల్, పసులది కిరణ్ ముదిరాజ్, మంద బలరాం , ఏనుత్తుల శ్రీకాంత్ , బాన ప్రకాష్ , ఏనుతుల సురేష్, మంద డానియల్** తదితరులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు



సదాశివపేట వాస్తవ తెలంగాణ ” ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా:సదాశివపేట మండలం తుమ్మలపల్లి కి చెందిన పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్లో చేరారు వీరికి పార్టీ పండగ కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు పిల్ల కాంగ్రెస్ అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలు ఆకర్షితులై కాంగ్రెస్ చేరారని తెలిపారు.

# నాగారం కాంగ్రెస్ పార్టీ లోకి చెరికల పరంపర

## పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో గోపీకృష్ణ కాలనీ వాసుల చేరికలు...



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ లో నాగారం గోపీకృష్ణ కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, ఎక్స జెడ్పీటీసీ ముప్పు రాంరెడ్డి ఆధ్వర్యంలో లో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. కాంగ్రెస్ పార్టీ పథకాలా అమలు పేద ప్రజలకూ చేయూత నూ యిచ్చి , అభివృద్ధి చెందుతున్న తరుణంలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలిపించే ప్రయత్నంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నామని తెలిపారు. కేంద్రం లోనూ పార్టీ అధికారం లోకి వస్తుంది అని గోపీకృష్ణ కాలనీ వాసులు ధీమా వ్యక్తంచేశారు. ఈ పార్లమెంటు ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ నాగారం మున్సిపాలిటీ లో అధిక మెజారిటీ వస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, ఎక్స జెడ్పిటీసీ ముప్పు రాంరెడ్డి,నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ధనవంతునికి బీదవానికి మధ్య జరుగుతున్న ఎన్నికలు -మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి.



నర్సాపూర్, వాస్తవ తెలంగాణ //ధనవంతునికి బీదవానికి మధ్యన జరుగుతున్న ఎన్నికలని నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి అన్నారు. మంగళవారం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ ఎన్నికలు ధనవంతుడికి బిదవానికి మధ్య జరుగుతున్న ఎన్నికలని మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. తెలంగాణలో దివాళికోరు రాజకీయాలను సృష్టించింది బీఆర్ఎస్ పార్టీయేనని డబ్బులతో ఓట్లు కొనుగోలు చేసి గెలవగలమనే సంస్కృతిని సృష్టించిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. అధికారం కోల్పోయినంత మాత్రాన ఇతర పార్టీల పైన దుష్ప్రచారం చేయడం మంచిది కాదని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందంటూ బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను అవాస్తవమని అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు గ్రామాలలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు ఇప్పటికీ సర్పంచులకు సుమారు ఒక్కొక్కరికి పది లక్షలకు పైగా పెండింగ్ బిల్లులు ఉన్నాయని ఇప్పటికీ సర్పంచులు బిల్లులు అందక ఆవేదన చెందుతున్నారని దీని అంతటికీ కారణం గత బిఆర్ఎస్ ప్రభుత్వమేనని వారు గుర్తుంచుకోవాలని మదన్ రెడ్డి అన్నారు. ఎవరిని బలవంతంగా కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవడం లేదని గతంలో నర్సాపూర్ ఎమ్మెల్యేగా ఉన్నందున నా అనుచర వర్గం స్వచ్ఛందంగానే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి 85 మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ఇతర పార్టీకి చెందిన ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికి 30 కోట్లు చొప్పున ఇచ్చి 15 మంది ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిన చరిత్ర బీఆర్ఎస్ దేనని ఆయన అన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా 9న నర్సాపూర్ పట్టణంలో రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో జరగనున్న భారీ బహిరంగ సభకు లక్ష మంది జనంతో సభను నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ కుటుంబ సభ్యులు మధ్యానం 3 గంటల సమయం వరకు సభ స్థలానికి చేరుకొని సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కేరళ ఎంపీ కే సురేష్ ,నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర నాయకులు సుహాసిని రెడ్డి, నర్సాపూర్ మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్,హంసి బాయ్, మణిదీప్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# కాంగ్రెస్లో చేరిన ప్రభు గౌడ్ సంగారెడ్డి.

## సంగారెడ్డి వాస్తవ తెలంగాణ



సంగారెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రభు గౌడ్ కాంగ్రెస్ పార్టీలో మంగళవారం చేరారు. డిసిసి అధ్యక్షురాలు నిర్మల రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మళ్లీ సొంత పార్టీలోకి రావడం ఆనందంగా ఉందని ప్రభు గౌడ్ కూడా తెలిపారు. ఎందుకు మెదక్ పార్లమెంట్ నుంచి కాంగ్రెస్ విజయానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. నీలం మదుకు మద్దతుగా ఎలక్షన్ అయ్యేవరకు నిరంతరం కృషి చేస్తామని ప్రభు గౌడ్ ఆయన అనుచరులు అందరు కలిసి నీలం మదనం గెలిపించడానికి కృషి

# రేపు లక్ష మందితో కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ - కేరళ ఎంపీ కే సురేష్.



నర్సాపూర్, వాస్తవ తెలంగాణ //పార్లమెంటు ఎన్నికలలో భాగంగా రేపు నర్సాపూర్ పట్టణంలో ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో జరిగే భారీ బహిరంగ సభకు లక్ష మందితో నిర్వహిస్తున్నట్టు కేరళ ఎంపీ కే సురేష్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి మెదక్ జిల్లా అంటే ఎంతో అభిమానమని గతంలో ఇందిరా గాంధీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా గెలుపొంది ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించారని అటువంటి స్థానంలో బడుగు బలహీన వర్గాల అభ్యర్థి అయిన నీలం మధు ముదిరాజును కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మెదక్ ఎంపీ అభ్యర్థిగా నియమించడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎంతో ప్రతిష్టగా చెప్పుకునే మెదక్ పార్లమెంట్ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి నీల మధు ముదిరాజును గెలిపించాలని ఆయన అన్నారు. రేపు జరగబోయే సభకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు మధ్యాహ్నా 3 గంటలలోపు సభ స్థలానికి చేరుకొని రాహుల్ గాంధీ సభను విజయవంతం చేయాలని కే సురేష్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి,నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర నాయకులు సుహాసిని రెడ్డి, నర్సాపూర్ మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, హంసీ బాయ్, మణిదీప్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# బీసీలు రాజ్యాధికారం చేపట్టేందుకు జర్నలిస్టులు కృషి చేయాలి బిజెపి రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్




కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ )బీసీలు రాజ్యాధికారం చేపట్టాలంటే మరో ఉద్యమం జరగాలని రాజ్యసభ సభ్యులు బిజెపి జాతీయ ఓబీసీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కే లక్ష్మణ్ అన్నారు. మంగళవారం హైదరాబాదులోని హెటల్ సెంట్రల్ కోర్టులో బీసీ జర్నలిస్టుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారం కోసం బీసీ జర్నలిస్టులు సోషల్ మీడియా వారియర్లుగా మారాల్సిన అవసరం ఉందన్నారు. అగ్రకులాల చేతిలో మీడియా సంస్థలు ఉన్నప్పటికీ పనిచేస్తున్నది బీసీ జర్నలిస్ట్ లేనని ఈ సందర్భంగా తెలిపారు. దేశంలో బీసీలకు రిజర్వేషన్లు పెట్టాలని, ఇందులో భాగంగా కాకా కలేకర్ కమిషన్ వేస్తే దానిని కనుమరుగు చేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం తర్వాత సూచించిన నేపథ్యంలో నెహ్రూ మూలంగా బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు రాలేకపోయాయని అన్నారు. బీసీలు కేవలం ఎవరి కులాలకు వారు కాకుండా బీసీ కులాలు అందరూ ఏకమై బీసీలుగా ముందుకు సాగితే బీసీలు రాజ్యాధికార దిశగా అడుగులు వేయవచ్చన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సీనియర్ జర్నలిస్టు శిల్వేరి శ్రీశైలం మాట్లాడుతూ బుద్ధి జీవులైన జర్నలిస్టులు అందరికమై బీసీ రాజ్యాధికార దిశగా కార్యచరణ రూపొందించాలని సూచించారు. బీసీ జర్నలిస్టుల వాదం గ్రామ గ్రామాన ప్రతి ఒక్కరిని ఆలోచించే విధంగా కార్యచరణ రూపొందించి భవిష్యత్తులో బీసీ జర్నలిస్టులు పెద్దన్న పాత్ర పోషిస్తేనే బీసీల రాజ్యాధికారం సాధ్యమన్నారు. స్వాగత ఉపన్యాసం సీనియర్ జర్నలిస్ట్ విద్య వెంకట్ చేశారు. సీనియర్ జర్నలిస్ట్ ప్రభంజన్ యాదవ్ మాట్లాడుతూ అనాదిగా అగ్రకులాల నేతలు అందరూ ఏకమై ఎదుగుతున్న బీసీ నాయకులను అణగదొక్కే ధోరణి మొదటి నుండి వస్తుందని అన్నారు. బీసీ జర్నలిస్టులు అందరి ఏకమై అగ్రకుల నాయకుల ఆధిపత్యాన్ని తగ్గించి, బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని జర్నలిస్టులను కోరారు. కాళోజి టీవీ సీఈవో దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఎన్నికల్లో ప్రభుత్వమే మారిందని వెలమ దొర ప్రభుత్వం పోయి రెడ్డి అధికారంలోకి వచ్చారని ద్వారా బీసీలకు న్యాయం జరగదని అన్నారు. రాజకీయపరంగా పదవులతో పాటు ఇతర కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో సైతం అగ్రకులాలకు అగ్ర తాంబూలం వేశారన్నారు. సీనియర్ జర్నలిస్ట్ సతీష్ కమల్ మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారం రావాలంటే రాజకీయ ఒత్తిడి తీసుకొచ్చే మరో ఉద్యమం జరగాలని తద్వారా అనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు. సీనియర్ జర్నలిస్ట్ మేడం మధుసూదన్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న బుద్ధి జీవులుగా కొనసాగుతున్న బీసీ జర్నలిస్టులు అందరమేకమై బిసి రాజ్యాధికార దిశగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీనియర్ జర్నలిస్టు ఉప్పు సత్యనారాయణ మాట్లాడుతూ బీసీలలో రాజకీయ చైతన్యం లేకపోవడం మూలంగానే ఇంకా అగ్రకులాల చేతిలో అధికారం ఉంటుందని బీసీలంతా ఏకమై రాజ్యాధికార దిశగా పోరాటం చేసి బీసీ రాజ్యాధికారాన్ని సాధించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గోపి యాదవ్, కోట్ల చంద్రకాంత్, సతీష్ ముదిరాజ్, తేళ్ల హరికృష్ణ, పుట్టి నగేష్,నాగుల అంజిబాబు నేత, కాసాని రంజిత్ ముదిరాజ్ చంద్రశేఖర్ నామాల శ్రీకాంత్, కార్టూనిస్ట్ నారు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థికి మద్దతుగా ఇంటింటా ప్రచారం.



సంగారెడ్డి న్యూస్ ప్రతినిది వాస్తవ తెలంగాణ సంగారెడ్డి జిల్లాలోని ఉమ్మడి మెదక్ జిల్లా ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా. సంగారెడ్డి 11వ వార్డు కౌన్సిలర్ గడ్డం సరిత తులసిరామ్ మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు బీసీ బిడ్డను పార్లమెంట్కు వంపాలని తులసిరాం కోరారు. అందరూ కమ్మ కాపు వాళ్లే ఉన్నారని అలాంటప్పుడు మన బీసీ బిడ్డ పార్లమెంటుకు చేరేందుకు మనందరం కృషి చేయాలని వారు సంగారెడ్డిలో 11వ వార్డు కౌన్సిలర్ ఇంటింటా ప్రచారం నిర్వహించి నీలమ్మకు ఓటు వేయాలని మద్దతు తెలిపారు.

# వానమ్మ వానమ్మ ఒకసారి రావమ్మ అంటూ

## వానమ్మ వానమ్మ ఒకసారి రావమ్మ అంటూ ప్రచారం ప్రచారం





కుత్బుల్లాపూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:మేడ్చల్ జిల్లా సూరారం లో నీటి సంరక్షణ అవగాహన కల్పిస్తూ ఓ పర్యావరణ ప్రేమికుడి ప్రయత్నం.....వానమ్మ వానమ్మ ఒకసారి రావమ్మ అంటూ ప్రచారం.వేసవికాలంలో నీటి కొరత ఉండకూడదు, హైదరాబాదు మరో బెంగుళూరు కాకూడదు అనే సదుద్దేశంతో నీటి పొదుపు పై అవగాహన కల్పిస్తూ, ప్రచార వాహనం కుత్బుల్లాపూర్ యమ్.యల్.ఏ వివేకానంద మరియు యమ్.యల్.సి శంభీపూర్ రాజు లచే ప్రారంభించారు పర్యావరణ ప్రేమికుడు రవీందర్ ముదిరాజ్ వర్షపు నీరే జీవనాధారం-కాపాడుకోవడం మనందరి భాద్యత.మన హైదరాబాదు నగరం మరో బెంగుళూరు కావద్దని తపన అంటూ, ఇంకుడు గుంతలు తీయ్యండి,,ఉన్న గుంతలను సరిచేయండి..ఉన్న చెరువులను కాపాడుకుందాం,,వాటిలో వర్షపు నీరు నిలువకు పూటిక మట్టి ని తొలగించాలి,,,భూగర్భజలాలు పెంచాలి లేదంటే రాబోయే రోజుల్లో ఇంట్లో నీళ్ళు ను దోచుకొనే దొంగలు తయారు అవుతారు...వానమ్మ వానమ్మ ఒక సారి రావమ్మ అంటూ ప్రచారం రథంపై విన్నూత్నంగా ప్రచారం చేస్తున్నారు సూరారం కాలనీ కి చెందిన పర్యావరణ ప్రేమికుడు రవీందర్ ముదిరాజ్.రాబోవు తరాలకు నీటి కొరత ఉండకూడదు వర్షపు నీటిని పొదుపు ఎలా చేయాలనే విధంగాఅవగాహన సదస్సు ఏర్పాటు చేస్తూ నగరం నలు మూలల ప్రచారం చేస్తున్నారు..

# ఘనంగా తోటి మిత్రుడు సీనియర్ జర్నలిస్ట్ దుర్గారావు జన్మదిన వేడుకలు



కుత్బుల్లాపూర్,( వాస్తవ తెలంగాణ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో %జ%2తెలంగాణ న్యూస్ చానల్, వాస్తవ తెలంగాణ దినపత్రిక జర్నలిస్టు గా విధులు నిర్వహిస్తున్న కేబుల్ టీవీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్, టి డబ్ల్యూ జే ఎఫ్ డిస్టిక్ నెంబర్ దుర్గారావు జన్మదిన వేడుకలు పాత్రికేయుల ఆధ్వర్యంలో షాపూర్ నగర్ లోనీ శుభం హెూటల్లో మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు. సహ పాత్రికేయులతో కలిసి దుర్గారావు జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎక్కడా రాజీ పడకుండా వార్తల సేకరణలో నిర్విరామంగా కృషి చేస్తున్న మిత్రుడు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో తన కుటుంబ సభ్యులతో నిండు నూరేళ్ళు సంతోషంగా జీవించాలని అన్నారు. కాలక్రమేణా విధి నిర్వహణలో మరింత రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేబుల్ టీవీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పర్వేజ్, జనరల్ సెక్రెటరీ వెంకటేష్ , ఆర్గనైజేషన్ సెక్రటరీ రమేష్ , సీనియర్ పత్రికేయుడు బాలరాజు,ఆనంద్ కుమార్, దీపక్, కేబుల్ టీవీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లాసదాశివపేట మండలం తుమ్మలపల్లి కి చెందిన పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్లో చేరారు వీరికి పార్టీ పండగ కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు పిల్ల కాంగ్రెస్ అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలు ఆకర్షితులై కాంగ్రెస్ చేరారని తెలిపారు.

# ఇండియా కూటమిలో ప్రధాన మంత్రి ఎవరు.



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.**

దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల్లో 50% పోలింగ్ పూర్తి అయిన ఇప్పటివరకు ఇండియా కూటమి ప్రధానమంత్రి ఎవరు తెలియదని తమిళనాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అన్నమలై అన్నారు. బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థికి మద్దతుగా సంగారెడ్డిలో బైక్ ర్యాలీ మంగళవారం ప్రధానమంత్రి మళ్లీ నరేంద్ర మోడీ కావాలని దేశవ్యాప్తంగా ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు అభ్యర్థి రఘునందన్ రావు పాల్గొన్నారు. బి ఆర్ ఎస్ కుబిగ్ షాక్ సంగారెడ్డిలో సంగారెడ్డి లోని టిఆర్ఎస్ ప్రధాన అధికారి దేశ్పాండే తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నమాలై ఆధ్వర్యంలో బీజేపీ కండువా కప్పుకొని బిజెపి తరఫున ప్రచారంలో పాల్గొన్నారు. మెదక్ పార్లమెంట్ అభ్యర్థికి మద్దతుగా దేశ్పాండే మాట్లాడుతూ తప్పకుండా రఘునందన్ రావు ను ఓటేసి గెలిపించుకోవాలని తెలిపారు.

# విజయవంతమైన ఆటో కార్మికుల హక్కుల సాధన రాష్ట్ర మహాసభ

## ముఖ్య అతిథులుగా హాజరైన గుడిమల రవికుమార్ టీ ఏ డి యూ రాష్ట్ర అధ్యక్షులు, , తెలంగాణ రాష్ట్ర జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్



రామగుండం, వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(లిసూర్య మొబైల్ రాజు)రాష్ట్రంలోని నలుమూలల జిల్లా నుండి తరలివచ్చిన ఆటో కార్మికులను గుడిమల్ల రవికుమార్ మంద రవికుమార్ మాట్లాడుతూ, మన సమస్యల్ని నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వాలను ప్రతిపక్షాలను ఎవరిని కూడా ఉపేక్షించేది లేదని, మహాలక్ష్మి పథకం ద్వారా జరిగిన నష్టాన్ని ప్రభుత్వం వెంటనే పూడ్చలని,,అందుకోసం ప్రతిపక్షం కూడా ఒత్తిడి తేవాలని నాయకులు తీర్మానించారు. ఇట్టి రాష్ట్ర కమిటీ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణ కూడా ప్రకటిస్తామని తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బోదాసు నర్సింహులు, జేరుపోతుల కుమార్,నల్లమస సాయి, దార మధు, వేల్పుల నరేష్, జీడి శ్రీనివాస్, మాతంగి శివరాజ్, కాంపెల్లి శ్రీనివాస్ కాశిపేట రాజయ్య, కట్ట రామ్ కుమార్, పొట్ట మధుకర్, నీలారపు రవి, చల్లవిక్రమ్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సంగారెడ్డి.పట్టణానికి బైక్ ర్యాలీ భారతీయ జనతా పార్టీ



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా: సదాశివపేట నుండి సంగారెడ్డి పట్టణానికి బైక్ ర్యాలీ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి రఘునందన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అన్నమలై ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమనికి రాజంపేట పట్టణానికి సంబంధించిన కార్యకర్తలు బైకులను సాధారణంగా స్వాగతం చేస్తూ భారతంతో పార్టీ జెండాను ఊపి.ప%శీ%పడం జరిగింది

# పెద్దపల్లిలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో బీజేపీ జాతీయ అధ్యక్షులు జె పి నడ్డా



రామగుండం, వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)సోమవారం పెద్దపల్లిలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో బీజేపీ జాతీయ అధ్యక్షులు జె పి నడ్డా పాల్గొన్నారు వారిని కలిసేందుకు బీజేపీ నాయకులకు అవకాశం కల్పించారు ఇందులో భాగంగా గోదావరిఖనికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్ కు ఈ అవకాశం దక్కింది బీజేపీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జె పి నడ్డాను వీడ్కోలు కార్యక్రమంలో కలిసేందుకు అవకాశం ఇచ్చారు గత ముప్పై సంవత్సరాలుగా బీజేపీ కి సేవలందిస్తున్నందుకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఈ అవకాశం కల్పించింది ఈ వీడ్కోలు కార్యక్రమంలో బీజేపీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ గారు పాల్గొన్నారు.

# భవాని మాత మందిరంలో వేడుకలు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి పట్టణంలోని పురాతనమైన భవాని భవనేశ్వరి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి పంచామృతాలతో అర్చకులు ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను చేశారు మహిళలు లలిత సహస్ర పారాయణం చదివి సామూహిక కుంకుమార్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు అనంతరం ఆలయంలో ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మందిరానికి వచ్చే భక్తులు అధిక సంఖ్యలో రావడం ఇది మొదటిసారి అని ఆలయ కమిటీ వారు తెలిపారు.

# పెద్దపల్లి జిల్లా,పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో డీసీసీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాలకుర్తి మండలం లోని ఈసాల తక్కళ్లపెల్లి మరియు కొత్తపల్లి గ్రామాల పర్యటన.



రామగుండం, వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు) మండలం లోని ఈసాల తక్కళ్లపెల్లి అదేవిధంగా కొత్తపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఉపాధి హామీ కూలీల సమావేశం సభల్లో పాల్గొన్నా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,ఎమ్మెల్యే మాట్లాడుతూ.ఆయల్లా శాసనసభ ఎన్నికల్లో ఏదైతే కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చి మీ ముందుకు వచ్చిందో ఆ మాట, ఆ హామీలు నిలబెట్టు కోవడానికి చిత్తశుద్ధి తో పని చేస్తున్న పార్టీ, ప్రభుత్వం ఈ ప్రజా ప్రభుత్వం, ఈ ప్రజా పరిపాలన లో ప్రజల అందరికి సమా న్యాయం ఉంటుంది అని పేర్కొన్నారు,అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందజేయడం జరుగుతుంది అన్నారు,ఇచ్చిన మాట కోసం ఎంత కష్టం అయినా భరించి ప్రజల కష్టాలు తీర్చడానికి ఆంజనేయుడు లాగ మీకు కాపలా కాస్త అని రామగుండం రాజన్న మాట ఇవ్వడం జరిగింది.ఈసాల తక్కళ్లపెల్లి, కొత్తపల్లి, రామారావు పల్లి, పుట్నూర్, గుడిపల్లి, జయ్యారం, గ్రామాల వరకు ఎల్లంపల్లి -పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ను అతి త్వరలోనే ప్రారంభించి 2 సంవత్సరాల కాలంలోనే పూర్తి చేసి ప్రతి రైతు 3 పంటలు సైతం పంటలు పండించే విధంగా నీరు అందవ్వ బోతున్న ఐటీ మంత్రి శ్రీధర్ బాబు మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అని ఈసందర్భంగా,తెలియజేస్తున్నాను.కుక్కల గూడూరు లో బండల వాగు ప్రాజెక్టును పూర్తి చేసి ఇంకో 2 నెలల్లో రైతులకు నీరు అందేలా చూస్తా అని మాట ఇస్తున్నా అని పేర్కొన్నారు,ఉపాధి హామీ కూలీలు స్వేచ్ఛగా జీవిస్తున్నారు అని ఓర్వలేక బీజేపీ మరియు బి.ఆర్. ఎస్ పార్టీలు కలిసి ఉపాధి హామీ పథకం రద్దు చేయాలనీ చూస్తున్నారు కానీ రాహుల్ గాంధీ గారి నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ కూలీ పని చేస్తున్న వారికీ రోజుకు 400 రూపాయలు ఇవ్వనున్నది అని మాట ఇస్తున్నా.ఇక్కడ ఉన్నటువంటి అక్క -చెల్లమ్మ లకు, ఒక్క అన్న గా ఇక్కడ ఉన్నటువంటి పెద్దమ్మలకు కొడుకు గా, ఇక్కడ ఉన్నటువంటి తమ్ముళ్లకు ఒక్క అన్న గా, ఈ ప్రాంతం బిడ్డగా, రామగుండం ఎమ్మెల్యే గా నాకు అవకాశం ఇచ్చి మీ ఎమ్మెల్యే గా గెలిపించినా నా కాంగ్రెస్ పార్టీ కుటుంబం సభ్యులరా, మనం అందరం గడ్డం వంశీ కృష్ణ ను కూడా భారీ మెజారిటీ తో గెలిపించడంలో మనం ముందు వరుసలో ఉండి రేపు మన ప్రాంతం అభివృద్ధి కోసం అనేక నిధులు మంజూరు చేపించుకొని మన గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలంటే, మనం గడ్డం వంశీ కృష్ణ గారి చేతి గుర్తు కు ఓటు వేయాలని కోరడమైనది,ఈ సమావేశం లో పాలకుర్తి మండల ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సంఘం నాయకులు మైస రాజేష్ కు పరామర్శ,సామాజిక స్వచ్ఛంద సేవకులు దళితరత్న డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్య

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా( సూర్య మొబైల్ రాజు) అంబేద్కర్ సంఘం నాయకులు మైస రాజేష్ కు పరామర్శ.ఇటీవల అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు మైస రాజేష్ తల్లి మైస వీరమ్మ స్వర్గస్తులైనారు. ఈరోజు కమాన్పూర్ మండల తాజామాజీ మార్కెట్ చైర్మన్ దాసరి రాజలింగు. సామాజిక స్వచ్ఛంద సేవకులు దళితరత్న డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్య వారి ఇంటికి వెళ్లి మైసవీరమ్మకు నివాళు లర్పించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి మైసరాజేష్ ఆత్మీయంగా పలకరించి పరామర్శించారు..



# తెలంగాణలో పార్లమెంట్లో ప్రశ్నించే గొంతుకలను గెలిపించాలి.

**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.**

సంగారెడ్డి జిల్లా సమస్యలపై పార్లమెంట్లో ప్రశ్నించి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు మందుల వరలక్ష్మి అన్నారు. సంగారెడ్డి పట్టణం ఏడవ వార్డులో మంగళవారం టిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను టిఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని తెలిపారు పార్లమెంట్లో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్న మాటలు ఏమిటి పనికిరాకుండా ఉన్నాయని ప్రశ్నించే గొంతును కూడా నొక్కిస్తున్నారని ఆమె తెలిపారు అలాంటప్పుడు బి ఆర్ ఎస్ నాయకులు పార్లమెంట్ అభ్యర్థిని ఎన్నుకోవాలని బి.ఆర్.ఎస్ అభ్యర్థి పార్లమెంటుకు ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను గెలిస్తే గవర్నమెంట్ లో గెలిపించే ప్రశ్నించే హక్కు ఉంటుందని ఆమె తెలిపారు అందరూ కలిసి వెంకట్రాంరెడ్డిని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.



# గీతము పరమాణు అధ్యయనంపై పరిశోధనా ప్రాజెక్టు



Prof. M. Rama Rao



Dr. P. Vasudevaraju

పటాన్‌చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్:'మెటాస్టాసిస్లో సీడీ151 పాజిటివ్ సీరం ఎక్సోసోమ్స్ ఉత్పన్నమైన ట్రిపుల్ నెగటివ్ బ్రెస్ట్ క్యాన్సర్ రోగుల పాత్రపే పరమాణు అధ్యయనం' కోసం పరిశోధనా ప్రాజెక్టును గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి కేటాయించినట్టు ఉపకులపతి ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ నుంచి రూ.74.04 లక్షలతో పరిశోధనా గ్రాంటును విద్య, పరిశోధనా సహకారాలను పెంపొందించే పథకం (స్పార్క్) కింద మంజూరు చేసినట్టు ఆయన తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ సెన్స్, లెఫ్ట్ సెన్సెస్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ రామారావు మల్లా ఈ ప్రాజెక్టుకు ప్రధాన పరిశోధకుడిగా (పీఐ) పనిచేస్తారన్నారు. అదే విభాగంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.వాసుదేవ రాజు సహ పరిశోధకుడిగా (కోపీఐ)గా వ్యవహరిస్తారని తెలిపారు. ట్రిపుల్ నెగటివ్ బ్రెస్ట్ క్యాన్సర్ రోగుల పాత్రప పరమ్నాణు అధ్యయనం కోసం ప్రభుత్వం నుంచి నిధులు సాధించిన ప్రొఫెసర్ రామారావు, డాక్టర్ వాసుదేవ రాజులను వీసీ అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు జ్ఞానాన్ని పెంపొందించడానికి, శాస్త్రీయ విచారణ యొక్క క్లిష్టమైన రంగాలలో పరిశోధన నెపుణ్యాన్ని సింపొందించడానికి గీతం నిబద్ధతకు ఉదాహరణగా చెప్పొచ్చన్నారు.

# కార్మిక సంఘాల మీడియా సమావేశంలో:ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్‌చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటుచేసిన కార్మిక సంఘాల మీడియా సమావేశంలో పాల్గొన్న పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి . ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, కార్మికుల హక్కులను కాలరాస్తున్న ఎన్డీఏ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హాజరైన అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, కార్మిక సంఘాల నాయకులు నర్రా బిక్షపతి, ఈశ్వర్ ప్రసాద్, తదితరులు.

# జోర్దార్ గా ప్రచారం..నీలం మధు ఎన్నికల ప్రచారం

**గజ్వేల్ నియోజకవర్గంలో నీలం మధు ఎన్నికల ప్రచారం**
**వంటిమామిడి, తునికి బొల్లారం , ఆర్అండ్ఆర్ కాలనీ, ములుగులో బైక్ ర్యాలీ, రోడ్ షో**
**మామిడ్యాల్ లో గిరిజనులతో నృత్యం**





హాజరైన జిల్లా అధ్యక్షుడు, గజ్వేల్ ఇంచార్జ్ నర్సారెడ్డి, ఎలక్షన్ రెడ్డి, ఆంక్షారెడ్డి

పటాన్‌చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్: గజ్వేల్ నియోజకవర్గంలో మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ఎన్నికల ప్రచారం జోర్దార్ గా కొనసాగింది. సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు వంటిమామిడి, తునికి బొల్లారం , ఆర్అండ్ఆర్ కాలనీ, ములుగులో బైక్ ర్యాలీ నిర్వహించారు. రోడ్ షో లో భాగంగా మామిడ్యాల్ లో గిరిజన మహిళలతో కలిసి నీలం మధు నృత్యం చేశారు. ప్రచారం రథంలో ఎంపీ అభ్యర్థి అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని అభ్యర్థించారు. రోడ్ షో చేపట్టారు. మండల పార్టీ అధ్యక్షుడు తమళ్ళి శ్రీనివాస్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు సలీం,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కడపల్ల కృష్ణ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు %==% రమేష్ రెడ్డి, మాజీ డిసిసిబి డైరెక్టర్ కుంట్ల లక్ష్మ రెడ్డి, మాజీ ములుగు పీఏసీఎస్ చైర్మెన్ పోషిరెడ్డి , మాజీ మండలధ్యక్షుడు శ్రీనివాస్ గుప్త, సీనియర్ నాయకులు ఎడ్ల పోచయ్య, గామిడి భూపాల్ రెడ్డి, బూరం గణేష్ యాదవ్, నర్సాపూర్ మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్, ఎస్సీ సెల్ నాయకులు నల్ల శ్రీనివాస్, బుడిగే సంజీవులు, తుడుం గోపాల్, న్యాలపల్లి బాబు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు. అందుబాటులో ఉంటా..ఎంపీ అభ్యర్థి నీలం మధుఅందరికీ అందుబాటులో ఉండి, మెదక్ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. ములుగు కార్నర్ మీటింగ్లో ఆయన మాట్లాడుతూ.. స్వర్గీయ ఇందిరాగాంధీ పోటీ చేసిన గడ్డం నుంచి తనకు ఎంపీగా పోటీ చేసే అవకాశం కాంగ్రెస్ పార్టీ కల్పించిందని తెలిపారు. ఇందిరమ్మ ఈ ప్రాంతానికి అనేక పరిశ్రమలు తీసుకొచ్చి అభివృద్ధికి బాటలు వేశారని గుర్తు చేశారు. గతంలో అధికారంలో ఉన్న పాలకులు పేదలను పట్టించుకోలేదని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లలో ఎంతమందికి డబుల్ బెడ్ రూములు కట్టించిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలోనే పేదలకు భూములు, ఇండ్లు ఇచ్చిందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో ఆరు గ్యారెంటీలు అమలవుతున్నాయన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, 200 రూపాయల కరెంటు తో పేదలకు మేలు చేసింది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తు చేశారు. తనను ఎంపీగా గెలిపిస్తే ఎంపీ నిధులు, రాష్ట్ర ప్రభుత్వం నిధులతో ఈ ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఆలోచించి ఓటేయాలని సూచించారు. బహిలంపూర్ గ్రామంలో పెండింగ్ సమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు. గ్రామానికి కలెక్టర్ ను తీసుకొచ్చి గ్రామ సభ ద్వారా సమస్యలన్నీ పరిష్కరించేందుకు బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.



## సంగారెడ్డిలో ఈదురు గాలులతో కూడిన వర్షం.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి. సంగారెడ్డి పట్టణంలో ఈదురు గాలులతో కూడిన వర్షం మంగళవారం కురిసింది వర్షం కురవడంతో ఎండ వేడిమితో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఉక్కపోతనుంచి వాతావరణం పూర్తిగా చల్లబడింది ఉపశమనం కలిగింది ఈదురుగాలు రావడంతో విద్యుత్ అధికారులు నిలిపివేశారు మామిడికాయలు రాలిపోయే అవకాశం ఉందని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వర్షాలు 15 రోజులు ముందు పడితే బాగుండేదని వ్యవసాయ అధికారులు వాపోయారు. సంగారెడ్డి పట్టణంలో మాత్రం వాతావరణం చల్లబడడంతో జనజీవనం అస్తవ్యస్తం కాకుండా ప్రశాంత వాతావరణంలో వర్షం పడటం వల్ల వేడి నుంచి ఉపశమనం చెందారు.

# కారు గుర్తుకు ఓటేద్దాం... వెంకట్రామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం





మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల సమస్యలను తీర్చిన ముఖ్యమంత్రి కెసిఆర్ గజ్వేల్ నియోజకవర్గానికి చేసిన పనులు మీ కళ్ళముందే ఉన్నాయని తెలంగాణ సమస్యలను ఢిల్లీలో వినిపించడానికి కలెక్టర్ పదవిని వదులుకొని ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వచ్చిన వెంకట్రాంరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాబులు రెడ్డి , జెడ్పిటిసి రాని సత్యనారాయణ గౌడ్, పేర్కొన్నా తూప్రాన్ మండలంలోని నర్సంపల్లి, వట్టూరు ఉపాధి హామీ కూలీలకు మరియు గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు ఉపాధి హామీ కూలీలతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకొని ఆయన మాట్లాడారు గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు కేసీఆర్ చేసిన సేవలను గుర్తించుకొని ఆయనను మరవకుండా మూడోసారి గెలిపించారని రైతన్నల అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులు అప్పులు చేయకుండా ఉండడానికి ఎకరానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారని కరెంటు వల్ల గాని పాముకాటుకు వల్ల గాని రైతులు చనిపోతే 5 లక్షల రూపాయల బీమా వారం రోజులలో ఇచ్చారని మహిళలు తాగునీటి కి బావుల వద్దకు వెళ్లి తీసుకురావద్దన్న ఉద్దేశంతో గోదావరి నీటి ప్రతి ఇంటికి నల్ల కలెక్షన్ ఇచ్చారని అని అన్నారు ఉపాధి హామీ కూలీలకు గతంలో ఏ విధంగా ఉండే ఇప్పుడు ఏ విధంగా ఉందని మీరే గమనించాలని కోరారు మెదక్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెంకట్రామిరెడ్డి జిల్లా కలెక్టర్ గా 11 సంవత్సరాలు పనిచేశారని ప్రజల సమస్యలు తెలుసుకునే వ్యక్తిగా ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో యువతకు ఉపాధి ఉద్యోగం కల్పించాలని ఉద్దేశంతో తన కుటుంబ సొంత నిధుల నుండి 100 కోట్లు తో యువతకు శిక్షణతో పాటు ఉద్యోగ ఉపాధి కల్పించడానికి కేటాయించారని తెలిపారు తెలంగాణ తెలంగాణ సమస్యలను ఢిల్లీలో వినిపించడానికి దమ్మున్న వ్యక్తి వెంకటరామ్ రెడ్డి అని అలాంటి వ్యక్తిని మనము భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కత్తుల సత్యనారాయణ , పట్లోరి రాజి రెడ్డి, మన్నె కృష్ణ , ప్రశాంత్, ఆంజనేయులు గౌడ్,కృష్ణారెడ్డి, మల్లారెడ్డి ,సంతోష్ రెడ్డి, నరసింహారెడ్డి, హరీష్ గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఓట్లు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ బిజెపి పార్టీలకు లేదు....కారుకు ఓటు వేస్తేనే అభివృద్ధి.. సుజీత్ రెడ్డి



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : పేద ప్రజలకు నిరుద్యోగ యువత శిక్షణ ఉద్యోగం కల్పించడానికి మెదక్ ఎంపీగా అభ్యర్థిగా బి ఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న వెంకట్రాంరెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ నాయకులు వెంకట్రాంరెడ్డి సోదరుని కుమారుడు సుజిత్ రెడ్డి తెలిపారు మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామంలో నాయకులు పురం రవి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు బాబాయ్ ని గెలిపిస్తే ప్రతి మండలానికి ఒక ఫంక్షన్ హాల్ నిర్మించి ఉచితంగా పెండ్లిలకు ఇస్తామని నిరుద్యోగ యువతకు వెంకట్రాంరెడ్డి ఫౌండేషన్ ద్వారా ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఇప్పించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని మీ బిడ్డల భవిష్యత్తు కు అండగా బాబాయ్ ఉంటారని అన్నారు కెసిఆర్ ప్రభుత్వ ఆయంలో 11 సంవత్సరాలు కలెక్టర్ గా పనిచేసిన అనుభవన వెంకటరామిరెడ్డి ఉన్నత పదని వదులుకొని పేదలకు సేవ చేయడానికి ముందుకు వచ్చారని అన్నారు ప్రకృతి వనం డంపింగ్ యార్డ్ స్మశాన వాటికలు అనేక కార్యక్రమాలను ప్రతి గ్రామంలో చేపట్టాలని అభివృద్ధి పనులను చూసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పురం రవి , వెంకట్ గౌడ్ , బిక్షపతి, రాహుల్ రెడ్డి, గిరిధర్, నరేష్, మంగే నాయక్, ఉదయ్ రంజన్ గౌడ్ ,ఆంజనేయులు, వివిధ గ్రామాల నాయకులు ప్రజలు గ్రామస్తులు పాల్గొన్నారు

## క్యాడర్,లీడర్లులేని బిజెపి పార్టీ... టేక్మాల్ మండలంలో బిజెపి పరిస్థితి కార్యకర్తల్లో అసంతృప్తి పట్టించుకోకపోవడమే ప్రధాన కారణం






కొంప ముంచిన లీడర్,మద్య కార్యకర్తల సమన్వయ లోపం

వాస్తవ తెలంగాణ న్యూస్ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి పవన్

టేక్మాల్,వాస్తవ తెలంగాణ న్యూస్: దేశం మొత్తం బిజెపి జపం చేస్తుందని దేశ ప్రధాని నరేంద్ర మోడీ చెప్తున్నప్పటికీ అక్కడక్కడ, వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని, స్వయంగా పార్టీ లో కొనసాగుతున్న మండల సీనియర్లు అంటున్న మాటలు. మండల నాయకులు, కార్యకర్తల్లో సమన్వయ లోపం ఏర్పడిందని పార్టీలో కొంత మంది కార్యకర్తలు నిరాశ చెందుతున్నారు. పార్టీ మీటింట్ ,సమావేశాలకు, సభలకు తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కించపరుచుతున్నారని మండి పడ్డారు. తాజాగా జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఆందోల్ నియోజకవర్గం అల్లాదుర్గం లో మంగళవారం ప్రధానమంత్రి ,హాజరైన సభతో గ్రామాలలో చర్చ మొదలైంది. టేక్మాల్ మండలంలో 29 గ్రామపంచాయతీలు, ఉండగా ఒక్క గ్రామంలో కూడా సర్పంచ్ , జడ్పిటిసి , ఎంపిటిసి , వార్డు నెంబర్లు, లేకపోవడం ఆ పార్టీని వెక్కిరిస్తుంది. భాజపా ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ మండల పరిధిలోని పాల్వంచ గ్రామ చౌరస్తా వద్ద, ఒక ఫామ్ హౌస్ లో ఉంటూ మండల నాయకులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుకుంటూ ప్రజల్లోకి వెళ్లి కేంద్రం ప్రవేశపెడుతున్న పథకాల గురించి వారికి అర్థమయ్యేలా వివరించాలని చెప్పినప్పటికీ, మండల నాయకుల్లో అంత జోష్ కనిపించడం లేదనే చెప్పవచ్చు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల ను వీడి భాజపాలో చేరినట్టే చేరి మళ్లీ సొంత పార్టీలోకి వెళ్ళిపోతున్నారు, మీటింగులకు బహిరంగ సభలకు దూర ప్రాంతాల నుండి కార్యకర్తలను అద్దెకు జెండాలు కట్టి తీసుకువస్తున్నారు, తప్ప మండలంలో నాయకులను కార్యకర్తలను బిజెపి తయారు చేసుకోలేకపోవడం గమనహార్వం. పార్టీకి పట్టుకొమ్మలు పల్లెటూర్లు అయినప్పటికిని ఆ పల్లెటూర్లలో ఉన్న జనాలను మర్చిపోవడం మండల బిజెపి నాయకులకు అలవాటుగా మారిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్రామాల్లో పూర్తి స్థాయిలో ప్రచారం నిర్వహించకుండా నామ మాత్రంగా ఒకటి,రెండు ఇండ్లు తిరిగి పోటోలకు ఫోజులు ఇస్తున్నారని ఆరోపణలుకూడా చేస్తున్నారు. ముందు ముందు ఏం జరగ బోతుందో వేచి చూడాల్సిందే...

## కాంగ్రెస్ పార్టీలోచేరిన మాజీ సర్పంచ్ ప్రభావతి పెంటయ్య.... పార్టీ కండువా కప్పిన ఎంపీ అభ్యర్థి నీలం మధు



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మనోహరబాద్ మండల బీఆర్ఎస్ పార్టీకి మరో భారీ షాక్ తగిలింది. మనోహరాబాద్ మండల పరిధిలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ ప్రభావతి పెంటయ్య కాంగ్రెస్ పార్టీలో భారీ ఎత్తున కార్యకర్తలతో చేరారు నేను నా అనుచరులం అందరం కలిసి నీలం మధు ను గెలిపించడానికి కృషి చేస్తానని తెలిపారు. మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ మండలంలో నిర్వహించిన రోడ్ షోలో భారీ ఎత్తున ప్రజలు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంలో మండల పరిధిలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ తాజా మాజీ సర్పంచ్ ప్రభావతి పెంటయ్య, సీనియర్ నాయకులు సాలె బిక్షపతి నీలం మధు, తూముకుంట నర్సారెడ్డి, గంగుమళ్ల ఎలక్షన్ రెడ్డి, చిట్కుల మైపాల్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి ప్రజలకి 6 గ్యారంటీలు అందించడంలో తనవంతు కృషి చేస్తామని తెలిపారు ఈకార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జూపల్లి మల్లారెడ్డి,గ్రామ అధ్యక్షుడు సాధు సత్యనారాయణ, నాయకులు మహిపాల్ రెడ్డి, వడ్ల రమేష్ చారి, శింగి రాంరెడ్డి,మధిరావు మహేష్ గౌడ్ మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# మంగంపేటలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం





జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా జిన్నారం మంగంపేట గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రాష్ట్ర యువత నాయకులు వెంకటేశం గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి వెంకటరామిరెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో బీఆర్ఎస్ మహిళా విభాగం





జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా కెబీఆర్ కాలనీ, వైయస్సార్ కాలనీలలో మంగళవారం బీఆర్ఎస్ మహిళా విభాగం నాయకురాలు, ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ రోజా రాణి, మాజీ జడ్పిటిసి బాల్ రెడ్డి, మున్సిపల్ శాఖ పార్టీ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డిలు కారు గుర్తుపై ఓటెయ్యాలని విస్తృత ప్రచారం నిర్వహించారు.

# కానుకుంట, అనంతారం గ్రామాల్లో జోరుగా





గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం కానుకుంట అనంతారం గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, జడ్పిటిసి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం గడపగడపకు వెళ్లి వెంకటరామిరెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. పార్టీ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యం అధికారుల నిర్లక్ష్యం





పుల్కల్,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని మంగళవారం కురిసిన వర్షానికి పలు గ్రామాలలో ధాన్యం తడిసి ముద్దయింది .మండల పరిధిలోని మిన్పూర్. కోడూర్. ఇసోజిపేట .గుంగుళూర్. గ్రామాలలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలు సరిగ్గా రాకపోవడంతో మంగళవారం కురిసిన వర్షానికి ధాన్యం తడిసి ముద్దయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గలాలపాటు పండించిన వరి ధాన్యాన్ని రైతులు ఆరబెట్టుకున్నారు. అయితే గత పది రోజుల నుండి దంచి కొడుతున్న ఎండలకు రైతులు పండించిన ధాన్యం దాదాపు మ్యాచర్కు వచ్చినాయి. అయితే సెంటర్ యజమానులు మరియు సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగానే లారీలు రప్పించకపోవడంతో ధాన్యం ముద్దయిందని రైతన్నలు కన్నీరు మున్నీరయ్యారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు లారీలను వెంటనే రప్పించి రైతన్న కన్నీటిని తూ డిచేల చెయ్యాలని రైతులు కోరుతున్నారు .సెంటర్లలో ఉన్న దాన్యం తక్షణమే సంబంధిత అధికారులు లారీలను రప్పించి నిల్వ ఉన్న ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని రైతన్నలు కోరుతున్నారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని రైతన్నలు ఉన్నారు.

# మెట్రో కెమ్ పరిశ్రమలో అగ్నిప్రమాదం

గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గద్దపూతారం పారిశ్రామికవాడలోని మెట్రో కెం పరిశ్రమలో సోమవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులకు గాయాలయ్యాయి. వెంటనే వారిని పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. రియాక్టర్ వద్ద ప్రమాదం జరిగినట్టుగా కార్మికులు తెలిపారు. అప్రమత్తమైన సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.




# 300 వందల బైక్ లతో నీలం మధుకు ఘన స్వాగతం పలికిన : చిట్కుల మహిపాల్ రెడ్డి



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు మంగళవారం రోజున మనోహరాబాద్ మండలంలో పర్యటించారు ఆయన వర్గల్ నుండి మండలానికి చివరి గ్రామమైన చెట్ల గౌరారం రంగయ్యపల్లి గ్రామం నుండి మాజి రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో 300 బైకులతో భారీ ర్యాలీగా స్వాగతం పలికారు స్వాగతం పలికిన వారిలో పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి ,వైస్ ఎంపీపీ విటల్ రెడ్డి రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, కావేరి భగవాన్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి తూప్రాన్ మండల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు భగవాన్ రెడ్డి నాగులపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు అబ్బూరి బాలేష్ ధర్మేందర్ జావేద్ వెంకట్ రెడ్డి రమేష్ గౌడ్ నరసింహారావు గౌడ్ నాని గౌడ్ ముదిరాజ్ సంఘం నాయకులు మైనార్టీ నాయకులు ర్యాలీలో మనోహరాబాద్ మండలం రంగాయపల్లి నుండి కళ్ళకల్ వరకు బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు, బైక్ ర్యాలీలో మన్నే ధర్మేంద్ర ముదిరాజ్, కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కోతులతో క్షణక్షణం భయం భయం

గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలో కోతిమూకలతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎండ తీవ్రతకు కోతులు జనాలపైకి ఎగబడి మరి దాడి చేస్తున్నాయి. ఇంట్లోకి చొరబడి వస్తువులు చిందరవందర చేస్తున్నాయని, ద్విచక్ర వాహనాల కవర్లను ధ్వంసం చేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. రోడ్ల పక్కన పెద్ద ఎత్తున కోతి మూకలు చేరి భయాందోళనకు గురి చేస్తున్నాయి. కోతుల బెడద నుంచి కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# బొల్లారంలో సిపిఎం ఇంటింటి ప్రచారం



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు కు మద్దతుగా బొల్లారం మున్సిపాలిటీలో సిపిఎం నాయకులు ఇంటింటి ప్రచారాన్ని మంగళవారం నిర్వహించారు. ఇండియా కూటమి అభ్యర్థి నీలం మదును గెలిపించాలని కార్మికులను కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్ డి ఏ కూటమి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థుల గెలుపే మా లక్ష్యం.గూడూరు ,



ఎన్డీఏ కూటమి గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్,తిరుపతి ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ రావుగెలుపే మా లక్ష్యం తో మంగళవారం మండలంలోని బిజెపి సీనియర్ నాయకులు నర్రా సంజీవ నాయుడు ఆధ్వర్యంలో విందూరు .విందూరు కండ్రిగ ప్రాంతాలలో పోలింగ్ బ్యాలెట్ పేపర్లను ఇంటింటికీ పంపిణీ చేశారు. రాష్ట్ర బిజెపి నాయకుల ఆదేశాల మేరకు,ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఎన్డీఏ కూటమి బలపరిచిన గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ ని,తిరుపతి ఎంపీ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు గెలుపు ప్రతీ ఒక్కరి భాధ్యతగా భావించాలని. నియోజకవర్గం ప్రజలకు వారు చేసిన మేలు అంతా ఇంతా కాదని అలాంటి గొప్ప మనుసున్న వ్యక్తులను .గెలిపించుకుంటేనే నియోజకవర్గం అభివృద్ధి
జరుగుతుందని,గూడూరు ప్రాంతమైన మన నియోజకవర్గానికి మేలు జరుగుతుందని,ఎంపీ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావ్ గెలుపే లక్ష్యంగా గ్రామ స్థాయిలో కీలక పాత్ర పోషిస్తుందని .నేటి నుండి ప్రచారంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలిపించుకునే భాధ్యత మాపై ఉ ందని తెలిపారు. ఈనెల 13వ తేదీ జరగబోవు ఎన్నికల ప్రచారంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి .నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల పైన దాడులు జరిగాయని ఎస్సీలకు సంబంధించిన 27 పథకాలు రద్దు చేశారని. బీసీ కార్పొరేషన్ నిధులను పక్కదారి పట్టించారని. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను. వైసీపీ నాయకులు దోచుకున్నారని తెలియజేశారు. ఈ అసమర్థత జగన్ పాలనకు గూడూరు ప్రజానీకం చరమ గీతం పాడాలని కోరారు.నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ కి సైకిల్ గుర్తు మీద , తిరపతి పార్లమెంట్ ఉమ్మడి% స్త్ర% కూటమి బిజెపి ఎంపీ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాదరావుకి కమలం గుర్తు మీద ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి .యూనిట్ ఇన్చార్జి కృష్ణారెడ్డి .రమేష్ యాదవ్. మహిళా నాయకులు చెంచులక్ష్మి .కవిత. నాగభూషణమ్మ .తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ లో మాయం

## ఆడిట్ లో బయట పడ్డ 18లక్షల మోసం





తూప్రాన్, నర్సింగ్ మండలం ఉపాధి హామీ పథకంలో నార్సింగ్ మండలం లో 18 లక్షలు మాయం చేసిన సంఘటన అధికారులకు షాక్ కు గురి చేసింది.నార్సింగ్ మండలం లో జాతీయ ఉపాధి హామీ పథకంలోని నర్సరీ స్టిక్స్,ట్యాంకర్స్ ఏర్పాటు తప్పుడు బిల్లులు చూపించి మండలం లో సుమారు 18లక్షలు లూటి చేసిన అవినీతి అధికారుల గుట్టు రట్టయింది. ఉపాధి హామీ సామజిక తనిఖీ లో అవినీతి బయట పడింది.ఈ విషయంలో జిల్లా పంచాయతీ అధికారికి పిర్యాదు వెళ్లినట్లు సమాచారం.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.